శ్రీ యజ్ఞహా గ్రంథాలయం

13623

శ్రీరస్తు.

శ్రీ మన్మహా గాయత్రీ లహరి.

ప్రథమ వీచిక.

గ్రంథకర్త:

బ్రహ్మశ్రీ గోదావరి లక్ష్మీపతిశాస్త్రులు.

సహజమహాకవి, జీడిగుంట.

ప్రకటనకర్త:

బ్రహ్మశ్రీ అఖండం చిదానందముగారు.

సమిశ్రగూడెం.

మొదటికూర్పు 1000 ప్రతులు.

శారదా ప్రెస్, తణుకు—1944.

సర్వస్వామ్యసంకలితము.

వెల రు. 0—8—0.

శ్రీ మన్మహా గాయత్రీ లహరి.

శుభమస్తు.

ప్రకటనకర్తృ ప్రశంస.

శా॥ శ్రీమదత్రిమహాసమిత్రగోత్రమున జనిం ♦ చె శ్రీయఖండాన్వయా
బ్దేముఖ్యంబయి, బ్రాహ్మణప్రథమ శా ♦ ఖీయంబుగా, నందువాక్
శ్రీమంతుండయి యొప్పెను న్నమృతవా ♦ గ్దేవస్థ క్షేత్రాఖ్య, లో
కామోదంకర పూర్ణసోమునకు గా ♦ యత్రి మదంబా సదా.

మ॥ మహిదేవప్లుసఖండవంశమున బెం ♦ పై రామరాజు, మత్పితా
మహియౌ శ్రీకనకాంబికా పితరులుం ♦ బహ్మాన్యులౌ నిత్య స
త్యహితాత్ముల్ కలదీపకుల్గ నవనీ ♦ తారాముదాంపత్యులౌ
ర్యహితా, నీకృప గీర్తి భాసిలిరి గా ♦ యత్రి మదంబా సదా.

శా॥ ఆసీతాంబ సహోదరీ సుగుణ ఖం ♦ డాన్యాస్వయోద్భాసినై
వాసిన్ వేంకటనర్సయాఖ్య శిల సం ♦ భాంబా వసూరత్నమం
దాసల్ పండగ వంశపావను బలి ♦ త్రాత్మ జదానంద ముర్
హాసాస్యున్ సుతుగాంచె నీకరుణ గా ♦ యత్రి మదంబా సదా.

మ॥ అందంబొప్పెడి వంశమందును బెడి ♦ ల్లాలైన మాణిక్య మం
దందేన్ బుత్రిని సుబ్బరావును జని ♦ ల్లాలైన రత్నాంబయు
దందేన్ దత్తకమాది నియ్యల సదా ♦ సంపంబు భక్తుండు నీ
యందే వేల్పు కను మిచ్చలిచ్చె తను గా ♦ యత్రి మదంబా సదా.

శా॥ ఆయానందము నాదుతండ్రి ఫల సి ♦ ద్ధ్యపాప్రియుండై మదుర
ప్రాయుండై ప్రియబంధుకోటుల నుసే ♦ వ్యాకృష్టి గాంచేయు నీ
గాయత్రీలహరీసుధాప్రియుడు బా ♦ గంబొచ్చునొత్తించె దీ
ర్ఘాయుష్కీర్తుల సంగ్రహమును గా ♦ యత్రి మదంబా సదా.

శా॥ గాయత్రీలహరీసుధా ప్రకటనన్ ♦ గాన్కల్ కలంబంబరా
లాయా ఖర్చులు నాకు నీకవికిన్ ♦ రత్నాచిదానందమా
హాయిన్ బోలును మిత్రి సుజ్ఞని గుర ♦ య్యన్ నన్ జిదానందు దీ
ర్ఘాయుష్యాద్యములిచ్చి ప్రోవుమిక గా ♦ యత్రి మదంబా సదా.

శ్రీ మన్మహా గాయత్రీ లహరి.

అవిఘ్నమస్తు.

వి జ్ఞ ప్తి.

—:0:—

శ్రీ మన్మహాగాయత్రీలహరి యను నీస్తవరాజంబును నా పదునెనిమిదవయేట శతకంబుగా వ్రాయసంకల్పించి స్వల్పకాలంబుననే పూరించి శ్రీ మన్మహాగాయత్రీ కరుణాకటాక్ష ప్రసారప్రసాదితమై నాకవనంబఖండ ధారాప్రవృత్తిగా మహాగోదావరీ లహరీ సంకాశ జవాతి ధారాళమై విజృంభించుటయు సన్మహాగాయత్రీ మహాభక్తుండ నేనగుటయు నఖండగాయత్రీ మహోపాసనారూపంబున బ్రత్యహంబు నొకపద్యంబుంబై చెప్పనెంచి శతకంబనుటకుబదులు లహరీ నామంబిడి,

శా॥ ప్రతిరోజీదినమందునొక్క పద్యమును నీ ♦ పై భక్తిమై వ్రాయగా
బ్రతినం బూనితి వ్రాయుభారమది నా ♦ పైనుండె వ్రాయించుకో
నతిభారంబది నీపయిన్ నిలిచె న ♦ ట్లౌటన్ మతిన్ నిల్చి నీ
వతిరక్తిన్ వరమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా.

అనుపద్దంబులో మొదలొక్కొకరోజటునిటుగా వ్రాయనిప్పటికి సుమారు పదమూడు వందలపద్యంబులైన నిందొక శతకముపెట్టి ప్రకటింపంబడియె నిందలి దోషంబులమ్మహాగాయత్రీ భక్తులే సవరించుకొందురుగాత.

బ్రహ్మశ్రీ గో దా వ రి ల క్ష్మీ ప తి శా స్త్రి లు,
సహజమహా కవి, గాయత్రీదాసు.

ఓమ్

శ్రీ మన్మహా గాయత్రీ పరమాత్మా రామార్యాభ్యాన్నమః

మన్మహా గాయత్రి లహరి.

ప్రథమ భాగము.

శ్రీ వ్యాప సర్వేశా దివిజా ♦ ళీపాదిముఖ్యామరా
విశ్వత్రయంత పిపీలికాదినటరా ♦ త్ర్యాచరిత్ప్రాతిక
వ్యాపారాంచిత పంచభూతమయులో ♦ ద్యాలోక బాహ్యాంతర
వ్యాపాత్మా నిను గొల్తు బ్రోవునను గా ♦ యత్రీ మదంబా సదా.

శా॥ శ్రీ మద్దివ్యమహాత్వదాయకవు సు ♦ శ్రీ బోధవున్ సర్వ వి
ద్యామాన్య ప్రదవున్ జనప్రదవు న ♦ త్యంతైహికాముత్ర సౌ
ఖ్యామోదప్రదవీవు దైవనుత వి ♦ ఖ్యాతా చతుష్షష్టి వి
ద్యామాతా నిను గొల్తుఁ బ్రోవునను గా ♦ యత్రీ మదంబా సదా. 2

శా॥ శ్రీకల్యాణకళావిలాసయుతమై ♦ చెన్నొందు నీరూపము౯
నాకన్దోయికిఁ బండువౌనటులఁగ ♦ న్నానేని తత్పుణ్యమే
నాకన్నింటఁ జయంబు గూర్చునిదె నీ ♦ గామించు కావ్యంబు నీ
వాకామ్యంబొనఁగూర్చి ప్రోవునను గా ♦ యత్రీ మదంబా సదా 3

మ॥ వినయంబొప్పఁగ నీదుపాదములకున్ ♦ వేజోతలర్పింతు నా
ఘనదుష్కర్మఫలంబుఁ ద్రుంచుచుఁ ద్వదై ♦ క్యానందసంప్రాప్తిగా
ననునీవేయొనరింపకున్నఁ నొరుల ♦ న్నన్ గల్లయేసుమ్ము నీ
యనుకంపన్ గనఁబర్చియేలు ననుఁ గా ♦ యత్రీ మదంబా సదా.4

మ॥ ఘనమో, నీచమొ, కష్టమో, సుఖమొ ని ♦ క్కంబో హుళక్కో కుశుభా
ద్యనుమోదప్రదమో, యశోపద్రవమొ యే ♦ మైనన్ సరే, నమ్ముచుం
టిని నిన్ నన్ జలమందొ పాలనొ కడిం ♦ దిన్ ముంచు మత్పాపిస్త్రీ
యనుకంపాసుధయూటఁ బ్రోవుమిక గా ♦ యత్రీ మదంబా సదా. 5

శా॥ నీనామంబు స్మరించుమాత్రమున మ ♦ న్నిక్కట్లకున్ జిక్కఁ బెన్
దీనత్వంబునఁ దుఃఖ వారినిధిఁ నెం ♦ తేమున్గియే పారమున్
గానంబోని కుకర్ముడైనఁ ఘనసౌ ♦ ఖ్యంబందునంద్రడల్లె, సౌ
ఖ్యానందంబిడి, భక్తుఁ బ్రోవు నను గా ♦ యత్రీ మదంబా సదా. 6

శా॥ నీనామంబె భవాబ్ధిసంతరణమున్ ♦ నీనామమారోగ్యముల్
నీనామంబె సమస్తపాపహరముల్ ♦ నీనామమే ధర్మమున్
నీనామంబె యనంతరసౌఖ్యకరిమా ♦ నీనామమే నమ్మినా
కా నల్వంచ నొసంగి ప్రోవునను గా ♦ యత్రీమదంబా సదా. 7

శా॥ యేమార్గిక్ దరియింపఁ బారమొకయిం ♦ తేలేక నుప్పొంగిన
న్నీమార్గిన్ వెదకించు, కుంఠనెడిము ♦ న్నీటిక్ భవత్పుణ్యపద్
ధ్యామంబుల్ మదిఁ నెంచికొల్చుటెటు ని ♦ త్యంబున్ ముదంబిచ్చి నీ
వ్యామోహంబ నుఃజూపి ప్రోవు నను గా ♦ యత్రీమదంబా సదా. 8

మ॥ తినఁగూడుల్ మరి కట్టగుడ్డ కరవై దీనన్ ♦ బ్రియాసంబుఁ నిం
కను నెన్నాళ్లు భరింతు? దుఃఖమునకున్ ♦ గట్టేది? నీవేయిటుల్
ననుగాదన్నటు లూరకున్న ♦ నికనల్ మన్నించువారేరి? నీ
యనుకంపల్ వెదజల్లి ప్రోవు నను గా ♦ యత్రీమదంబా సదా. 8

మ॥ స్వమతానన్యైకమతిల్ భవత్పదముల్ ♦ సాష్టాంగ దండప్రణా
మముల్ జేసి భజింతుఁ గొల్తు ♦ మదిసంభావింతు నాకబ్బు క
ష్టముల్ మార్చి సుఖంబుఁ గూర్చి, సకలై ♦ శ్వర్యంబుల్ దార్చి ని
త్యము నీదర్శనమిచ్చి ప్రోవునను గా ♦ యత్రీమదంబా సదా. 10

మ॥ హృదయోల్లాసము సంఘటింగనెపుడేఁ ♦ నేకార్యమేఁబూనిన
న్నైదియోవిఘ్నము ప్రాప్తమౌనకట యీ ♦ విఘ్నాధిపత్యత్వ మ
య్యది నీవందవా? అట్టినిన్దలచు నా ♦ కా కార్యవిఘ్నంబు నీ
వదియేడించి, జయంబు, నించుమికగా ♦ యత్రీమదంబా సదా. 11

మ॥ ప్రతిప్రత్యూషమునన్ సహస్రకర ♦ దివ్యద్బింబరూపంబుతో
సతిరమ్యారుణవజ్రకళలతోఁ ♦ హంసాధిరోహంబుతోఁ
జతురాస్యాత్మక బాలనామవగు వి ♦ శ్వ శ్రీ దవీవే దయా
యత నీదర్శనమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 12

మ॥ ప్రతిమధ్యాహ్నమునన్ సహస్రకరకుం ♦ భచ్ఛ్వేతబింబాకృతిన్
బ్రతిభాధిక్యత యౌవ్వనతన్ వృషభరా ♦ ఢ్వాహాధిరోహంబుతోఁ
వితతోగ్రాత్మక నైశుభంబులిడు సా ♦ వితాఖ్యవీవే దయా
యత నీదర్శనమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 13

మ॥ ప్రతిసాయంబునను్ సహస్రకరదీ ♦ వ్యచ్ఛోణబింబాకృతిన్
యుతశీతాసితసాత్వికోత్కళలతోఁ ♦ నుద్యత్ఖగేడ్వాహనై
సతవిష్ణ్వాత్మకవౌ కళాదవు సర ♦ స్వత్యాఖ్యవీవే దయా
యత నీదర్శనమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 14

శా॥ నీనామంబె విపద్ధరబతుల మొం ♦ తే, సచ్చిదానంద దం
బౌనంచున్ స్మరియింతుఁ సంతతము నం ♦ బౌచిత్తమెట్లన్య సం
ధానంబౌనో, యటంచుఁ భీతి త్వదభ ♦ నంబందు మన్నించి, బ్ర
హ్మానందంబునునించి, పెంచుమను గా ♦ యత్రీమదంబాసదా. 15

మ॥ జయభంగాప్తికిమున్న గాత్రహృదయా ♦ స్వాస్థ్యాప్తికిన్ మున్న పెన్
భయదుఃఖాప్తికిమున్న విచ్ఛకృతమౌ ♦ నహాఁలక్ష్మీ క్రియశ్రో
వ్యయసంప్రాప్తికిఁమున్న నాకు విజయ ♦ స్వాస్థ్యాదులున్ ద్వచ్ఛిద
వ్యయసంపదర్శనమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 16

శా॥ ధీరత్వంబును, సర్వకార్యజయముఞ్ ♦ దివ్యన్మహాశక్తిఁ వి
స్ఫారానర్గళసత్కవిత్వ రచనా ♦ ప్రావీణ్యసత్కీర్తు లిం
పారఁగ నాకు ననుగ్రహింతువని నీ పాదంబు లేనమ్మి ని
న్నారాధించెడి నన్నుఁ బెంచుమటు గా ♦ యత్రీమదంబా సదా. 17

మ॥ కలిలోనన్నిటు నిర్దయామతిని దుఃఖ ♦ ప్రాప్తుఁగావించి, బి
ట్టులుకన్ గూరిచి, నీవు మజ్జనని వి ♦ స్మోర్గంచుఁ ముమ్మాటికిన్
గలలోనైన సుసంగఁ నందనులు దుః ♦ ఖంబందనే తల్లి? తా
నలరన్ జేయదు? నన్నుఁ బ్రోవుమటు గా ♦ యత్రీమదంబా సదా 18

శా॥ పాత్రీ కాలము నిద్రఁ మేల్కనుమనిన్ ♦ ప్రార్థించుచున్ లేతు వి
ద్యాత్మాపంబిది దీనిపాలుఁ నను, నీ ♦ యారాధనన్ జేసి, వి
ద్యా త్మాత్మానసోటమే సకల వి ♦ ద్యామూర్తిక, త్వద్దృగా
యాతానుగ్రహకాంక్షిఁ బ్రోవుదనుఁ గా ♦ యత్రీమదంబా సదా. 19

మ॥ జగదంబా త్వదనుగ్రహామృతమహా ♦ సారార్ద్రిడానందుఁడున్
విగతాంహుండు మహామహుండతులుడున్ ♦ వేయేటికిన్ వాడెపో
భగవంతుండగునన్ బుధోక్తి నినుఁ సం ♦ భావించునీ నన్నుఁ జే
యఁగదే? యేతదదృష్టవంతునిఁగ గా ♦ యత్రీమదంబా సదా. 20

మ॥ తనబంధుండెనడన్ను జెవ్వడనుచున్ ♦ ధర్మైకమార్గప్రవృ
త్తిని సర్వం పరమాత్మవన్మతిని త్వ ♦ ద్దివ్యన్మహద్దర్శనం
బనయంబున్ గనువాడె పుణ్యుడుఁ జిదా ♦ త్మారాముడున్ వాడె నీ
యనుకంపన్ ననునట్లె ప్రోవుమిక గా ♦ యత్రీమదంబా సదా 21

శా॥ ప్రత్యూషంబున మేలుకొల్పుఁబవలం ♦ బాపెంపుఁ రేల్ కూర్కులున్
నిత్యంబున్ గృపఁబుత్తువీవు జననీ ♦ నీవేకదన్ నిల్చితో
సత్యంబించుక దెల్పి సత్కృపను సా ♦ త్విత్కృత్యమున్ సల్పినా
కత్యానందముఁగొల్పి ప్రోవుననుఁ గా ♦ యత్రీమదంబా సదా. 22

శా॥ నేనేవేళలనేని యేనెపముతే ♦ నిన్ జ్ఞానహీనుండనై
మానన్ బోకయ నల్పనెంతునపుడే ♦ మన్నించి సన్మార్గముఁ
బూనన్ మప్పి, జయంబుఁగూర్చి సుయశం ♦ బున్నిచ్చి నాసర్వమీ
వై నీదర్శనమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 23

శా॥ గాయత్రీభువనేశ్వరీయ దివ్యకరుణా ♦ కల్యాణ సంప్రాప్తిచే
నీయూరేమి జగాల నానము డనే ♦ నేమై చనుం...
వ్యాయామాంచితపాంసితీ ఘనకవి ♦ త్వాత్మయుతిన్ నెల్లు న
ల్లాయుశ్శ...లోనంగి ప్రోవుము గా ♦ యత్రీమదంబా సదా. 24

మ॥ కలలోనైనను నిన్నుకొల్వ మనియే ♦ నాగతిన్వమున్ బూనుపో
బ్రిలమోహధ్వాంత ఘనాఘనంబున మహా ♦ గ్రింతునన్ సద్ధర్మమున్
దొరంగన్ చేయంగ వెంగయొక్క...డిదో ♦ ...మన్నీయాత్మ వెం
పలదంగ వంగసంచి వెంచుమను గా ♦ యత్రీమదంబా సదా. 25

మ॥ జనని నీపదపంకజంబులనె నా ♦ స్వాంతంబునన్ దిక్కుగన్
సమ్మతిభక్తితోడ బరమా ♦ నందప్రదా నన్ను
దన వాత్సల్యతమెచ్చి నాహృదయ ప ♦ ద్మంబందు, వేసిచ్చి నీ
యనుకంపన్ గనుపర్చి ప్రోవుమనుగా ♦ యత్రీమదంబా సదా.26

మ॥ తనగర్భంబునజన్మమందిన తనపా ♦ దప్రాంతమందే స్వాం
దనుదేపేడను గుంద నేజనని స్వా ♦ త్మన్ దాలిమిన్ బూను? ద
త్తనయున్ ద్రోచుమనీ ప్రోవనూను? మహిమా ♦ తానర్వలోకాత్మ నీ
యనుకంపన్ భవదీయుఁబ్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా.2

మ॥ తలిదండ్రుల్ గురు లన్నదమ్ములు హితుల్ ♦ దారాదిబంధువ్రజం
బులు సర్వమ్మునునాకునీవె యితరం ♦ బొం డేమియున్ లేదు, వెం
పలరన్ సత్కృపఁజూపి, తద్విధుల నా ♦ యావేళలన్ నీవు న
న్నలరింపన్ గనుపించి ప్రోవుమిక గా ♦ యత్రీమదంబా సదా28.

మ॥ అరయన్ లోకములెల్ల, వేదమయ మ ♦ య్యామ్నాయశాస్త్రస్థమ
ఖ్యరహస్యార్థము నెమ్మదిన్ దరువ గా ♦ యత్రీమహావేదమా
తరమంచున్ గదె? యట్లనిర్గనుమహా ♦ ద్భాగ్యప్రతారాణమిం
పరయన్ దర్శనమిచ్చి ప్రోవుసను గా♦యత్రీమదంబా సదా. 29

శా॥ కష్టప్రాప్తికి గుందఁ జోక నిదిమ ♦ త్కర్త్రంబటంచెంతు నా
కిష్టంబుండదు నిన్నుఁ గూరుటకు నా ♦ కీవేకదా దిక్కనన్
భక్తిన్ జేసెదొ సుఖ్ముఁ జేసెదవొ మ ♦ త్ప్రాప్తంబుఁద్వల్లీల నీ
పట్టైశ్వర్యములిచ్చి ప్రోవు నను గా యత్రీమదంబా సదా. 30

మ॥ అపయాభావము పెంపఁ జోకమికఁ బ్రా ♦ పైయుండు నీవాడ నా
పదలన్ ద్రుంచి లసద్యశోధనము ల ♦ బ్బన్ జేయుమంబా ప్రియం
పద, భక్తేష్టద, వేయునేల? సుఖశ ♦ శ్వచ్ఛాశ్వతానంద భా
గ్యపదంబున్ దర్శనమిచ్చి ప్రోవుసను గా♦యత్రీమదంబా సదా. 31

శా॥ ఈ విశ్వంబు సృజించి పెంచి చెఱుచుం ♦ బ్రావేకదే? యంబుజ
ప్రవిశ్వంభరశంభువందిత విరా ♦ డ్బ్రహ్మార్కాకృతీ భాస్వతీ
కైవల్యప్రద సాంద్రభక్తజన సా ♦ క్షాత్కారిణీ నమ్మి నా
యాపద్బాంధవు నీవె ప్రోవుసను గా ♦ యత్రీమదంబా సదా. 32

మ॥ నినుభక్తిన్ గొనియాడనట్టి దినముల్ ♦ నిక్కంబుధీనెంచను
ర్ధినముల్ నాజను నిర్దలించుదినము ♦ ర్వీసద్దినంబౌనటం
డ్రినయంబున్ నిను గొల్చు నాకదిన స ♦ వ్యాసవ్యామిశ్లోల? స
వ్యనిదానం జెప్పుడిచ్చి ప్రోవుసను గా ♦ యత్రీమదంబా సదా. 33

శా॥ ఏనెవ్వండ? భవత్సుతుండఁ బరుడన్ నే ♦ గాను, నీయండనే
నే నేరంబులనేనిఁ జేతు జననీ ♦ యేమందువా? మాతృకా
స్థానంబందున నుంచు సుందుతుకు చే ♦ తల్ చేయడే? తల్లి నె
య్యానన్ బ్రోవదె? నన్ను బ్రోవుమటు గా♦యత్రీమదంబాసబా. 34

మ॥ ఉదయంబావిగఁ బ్రొద్దుపుచ్చకవరకో ♦ హా! నాదుపుణ్యంబదే
మొ? దయాలోలవు! వేదమాతవు, మహా ♦ త్మ్యాన్నాత్మనైనట్టి నీ
దు దయాపాత్రుఁ డ్వదర్చనంబిల మను ♦ ద్యోగంబుగానుండె నా
కడ పండన్ మదినిండఁ బ్రోవు గా ♦ యత్రీమదంబా సదా. 35

మ॥ ఇదె నిన్నమ్మితినంచు నేఁ బలుకగా ♦ నే నీవు నన్ సత్కృపా
భ్యుదయాంతఃకరణంబుతోడ నిదె నీ ♦ ప్రోతున్ సుతా యంచు ప్రో
వఁ నిర్ధంబిల ధర్మసౌరభమిళ ♦ ద్భావనంబకా? నమ్మి న
న్నదమాక్షిన్ దయ జూపి ప్రోవుమిక గా ♦ యత్రీమదంబా సదా. 36

శా॥ ఏనెవ్వండ? ద్వదంశజుండనుక దా ♦ హీనత్వమిట్లేల? నిం
కానన్ వీడదు? దీని బాపుమిక నా ♦ న్నత్వంబు నేకూర్చు దే
హానన్ బాధయ దేడ గల్గిన సమం ♦ బౌగాదె? నాబాధ నీ
దౌ, నింకేమి? విరాన ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 37

మ॥ ఇలలో నెందఱు సత్కృపీశ్వరులు తా ♦ రెన్నిపికాన్యాంబులన్
విలసత్పాఠన మొప్పవ్రాసిరి? మహా ♦ ద్విభ్యాగ్యులన్ పొందిర
య్యల మాహాత్మ్యమునీ కృపాకలనఁగా ♦ నా? నీకృపన్ గోరు నా
కలఘస్వాత్వ మొసంగి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 38

మ॥ ఇలలో బంధమయంబు, దుస్తరమునై ♦ యామాఢ్య నష్టస్వసే
కలిమాయాంధతమిశ్రమున్ గడువ ♦ శక్యంబా నె? యుష్మత్కృపా
కలితోద్యద్ద్రహాసచంద్రికలఁ గా ♦ కన్ వెన్ను లేదింక న
న్నలనీ సత్కృప జూపి ప్రోవుమిక గా ♦ యత్రీమదంబా సదా. 39

శా॥ ఏ తేజోమహిమ ప్రభావమున నీ ♦ యారేడులోకంబులన్
ధాతాజ్ఞానలనేత్రముఖ్యులు మహో ♦ ద్యచ్ఛక్తులాజ్ఞించిరో
ఆ తేజంబె భవత్స్వరూపము మదీ ♦ యాత్మన్ నిన్నున్ నమ్మినా
కా తేజంబొసఁగూర్చి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 40

శా॥ రేపుల్ మాపనకార్యులెల్లకుఁ ద్విజుం ♦ బ్రౌఢిధ్యాయులై దుష్టహృ
చ్చాపల్యంబునడంచి మించి, తమసీ ♦ సందర్శనంబంది దు
ర్వ్యాపారంబులనెల్ల ద్రెంచి, భవదై ♦ క్యానందమార్గింతు రీ
వా పుణ్యాంబునొసంగి ప్రోవుమనుగా ♦ యత్రీ మదంబా సదా. 41

శా॥ శ్రీగాయత్రి మహాత్మ్యవిత్ర త్రిజగ ♦ ద్గేయచారిత్రి శ్రీ
వాగీంద్రేంద్ర మహేశముఖ్యసుర సం ♦ భావప్రపాత్రా యటం
చేగానంబునతెంపునప్పుటకొ నం ♦ తే నీ మహాత్మ్యసంప
త్త్యాగంబుల్ గనుపట్ట ప్రోవుమను గా ♦ యత్రి మదంబా సదా. 42

శా॥ గాయత్రీ జనయిత్రి గాయకజగ ♦ త్కల్యాణసంధాత్రి స
న్న్యాయప్రాభవనేత్రి దివ్యమహిమాం ♦ చత్పుణ్యచారిత్రి తే
జోయుక్తామలగాత్రి పండితజన ♦ స్తోత్రా సుధాశ్రీ సుకీ
ర్త్యాయుశ్శ్రీలొసంగి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 43

శా॥ త్వన్మంత్రత్రయము సర్వబంధహరమున్ ♦ బాపౌఘసంహారమున్
సత్పాత్రీకృతసజ్జగత్త్రిపూజ్యమును శ ♦ శ్వచ్ఛాశ్వతానందసం
బుద్ధ్యుత్పాదనచంద్రికామయమును ♦ వ్యోమాతల్లియుష్మన్మహా
ద్యత్త్రిత్యక్షమొసంగి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 44

మ॥ ఘనవిద్యుల్లతికాసహస్రకర సం ♦ కాశోరు తేజోమయీ
దినరాత్ర్యాది విభేదకారిణి, మహా ♦ ద్దివ్యచ్ఛవిభాకారిణీ
చనవొప్పన్ నినునమ్మియుంటినిక వి ♦ స్తారానురాగంబు నా
య్యనఘాపై బ్రసరించి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 45

మ॥ ముదమొప్పారెడిలోకబాంధవుడగున్ ♦ మూర్తిత్రయాత్ముండును
ద్యదమందోష్ణసహస్రహస్తుడల సూ ♦ ర్యాంతర్మహత్తేజమీ
వు, దయాలోలవు, నిన్నెరుంగునలమ ♦ త్పుణ్యాంబగణ్యంబు నా
కదె పండన్ మదినిండ బ్రోవుము గా ♦ యత్రీ మదంబా సదా. 46

శ్రీ మన్మహా గాయత్రీ లహరి.

శా॥ ఇష్టాయిష్టములన్ విభేదమున ని ♦ ష్టింతే మదీయాత్మ యీ
దుష్టాశాహిమసాంద్రమయ్యె నికఁ ద్వ ♦ త్పూర్ణానుకంపావినిర్
దుష్టారోగ్యోదయదర్శనంబునిడి, సం ♦ తుష్టాత్మునన్ జేయ నీ
వష్టైశ్వర్యములిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 47

మ॥ సదసద్వస్తు వివేకసంభరితమున్ ♦ శాంతాస్పదంబున్, సుఖా
భ్యుదయంబున్, మహిమాకరంబునగు నీ ♦ పుణ్యోజ్వలన్నామమే
హృదయంబందు జపించుచుంటి త్రిజగ ♦ ద్ధృద్వ్యాప్తి నీ వింకన
వ్యదయన్ దర్శనమిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 48

మ॥ దయలేదే? నినుగొల్చు వారలకు ♦ త్యాగంబుగా ద్వదీయాకృతిన్
రయమొప్పారగఁజూపి వే విజయసా ♦ మ్రాజ్యాభిషిక్తత్వమ
వ్యయశక్తిన్ నెలకొల్పి ప్రోచుపటిమన్ ♦ బ్రార్థించుచున్నాడ న
వ్యయరక్తిన్ ననునట్లె యేల్కొనుము గా ♦ యత్రీ మదంబా సదా. 49

శా॥ నీరూపంబె యనంతశక్తియుతమున్ ♦ నీరూపమే ధర్మమున్
నీరూపంబె విరాట్స్వరూపమనుచున్ ♦ వేదోక్తులుండన్ ఖలుల్
నూరుల్ వేలును బ్రేలనేమియగు? నా ♦ లోనిల్చి యాహా హ నా
కారూపంబును జూపి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 50

శా॥ త్వల్లీలాపరమాణుమాత్ర జగమొ ♦ ప్పున్ గల్గుము వ్వోలలన్
ద్వల్లీలాపరమాణుమాత్ర సఫలై ♦ శ్వర్యాప్తక ప్రాప్త నా
ద్వల్లీలాపరిమాణముల్ గనదరం ♦ బా? త్వద్దయాపాలితు
ద్వల్లావణ్యతి జూపి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 50

శా॥ త్వద్ధ్యానంబె సమస్తదుర్విషయ వి ♦ ధ్వంసంబు దంశంబు స
ద్వాధ్యక్షోరుపదప్రదంబు ఘనని ♦ ర్వాణంబ స్పష్టంబు స
ద్వధ్యేయంబునటంచు వేదమయ వా ♦ గ్భావంబె సూటఁగద్వదు
ద్వధ్యాయిన్ నను నట్లె ప్రోవుమిక గా ♦ యత్రీ మదంబా సదా. 52

శా॥ త్వద్ధ్యానంబె మహామహత్వఘన సం ♦ ప్రాప్తంబగణ్యంబు స
ద్బుద్ధ్యానందమిహాన్యలోక విల స ♦ ద్భోగాస్పదంబుల్ బ్రిపూ
ర్ణాధ్యాత్మైక్యదమంచుబల్కు [illegible] మ్నాయంబులుస్మృత్పదో
ద్యద్ధ్యానం [illegible] ప్రోవ్రమిక గా ♦ యత్రి మదంబాసదా. 53

శా॥ [illegible] గెంచు [illegible] ♦ ర్భాగ్యంబు [illegible] మబల్
[illegible] లోక [illegible] బెంచు [illegible] ♦ [illegible] జేయుంచుని
[illegible] ♦ [illegible] నిలం
[illegible] టంబ [illegible] ప్రోవ్రను గా ♦ య[illegible] మదంబాసదా. 54

[illegible] ♦ [illegible] ప్రాంబ [illegible]
[illegible] బు [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] గా 55

శా॥ హృద్యంబో, యన హృద్యమో, [illegible] ♦ హృద్యంబటంచెంచిమ
[illegible] ♦ [illegible] మహాభక్తిని
[illegible] విద్యాప్రభో
[illegible] ప్రోవ్రను గా ♦ యత్రి మదంబాసదా. 56

శా॥ సాధుత్వంబున [illegible] చున్ ♦ శాంతాత్మ్యంబని [illegible] స
ర్వాధారమ్మను, [illegible], సుఖదం ♦ [illegible] శాంతి [illegible] లించు నీ
[illegible] ధాన్నిన్ బడి [illegible] ♦ కద నీకృపావర్ష మే
యాధారంబటనించి [illegible] గా ♦ యత్రి మదంబాసదా. 57

మ॥ శుభసమ్మోదమహత్వయుక్త [illegible] ♦ [illegible] రత్వాదీరత్వ స
ద్విభవోద్యజ్జయ [illegible] నిర్మలయశో ♦ దీవ్యన్మహాదృష్టదా
ర్ఢ్యా! భవత్పావనవిష్ణుపావన మహా ♦ ధ్వస్తంబు మన్మస్తమం
దభయంబం [illegible] నన్నుఁ [illegible] మిక గా ♦ యత్రి మదంబాసదా. 58

శా॥ భూరిమఖ్యస్థలిఁ గుంకుమంబిడి తదా ♦ పూర్ణాత్మకై సర్వ వి
ద్యారూఢా మహితా యటంచు నినునిత్యంబుగా మదిఁ గొల్చుత
న్మమం [illegible] త్రిలోకంబుల సకలో ♦ [illegible] నా
కామహాత్మ్యము [illegible] ప్రియనును గా ♦ యత్రీ మదంబా సదా. 59

మ॥ రమణీ సన్మహిమంబు [illegible] యను [illegible] ♦ [illegible] దా
ర్చ్య మహా [illegible] బ్రహ్మపదమును ♦ [illegible]
[illegible] ♦ [illegible]
యమహాత్మ్యము [illegible] ప్రియనుక గా ♦ యత్రీ మదంబా సదా. 60

మ॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] మన్మం మనో
[illegible] ♦ [illegible] మదంబా సదా. 61

శా॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] లోకముల గా ♦ [illegible], ని
[illegible] గా ♦ యత్రీ మదంబా సదా. 62

మ॥ అరిషడ్వర్గమునం దొకో యొకటి య ♦ త్యంతంబు [illegible]
స్థిరసౌఖ్యంబులఁ దీసి దుఃఖమయకరం ♦ [illegible] పై
వెరపింపఁగ దొడఁగెఁ గటా యెటులొ నీ ♦ వే దాని వారించి సౌ
ఖ్యరతిఁ నన్ననియించి పెంచుమిక గా ♦ యత్రీ మదంబా సదా. 63

మ॥ గతజన్మంబులనీఁ త్రిలోకజననీ ♦ కళ్యాణి గాయత్రియం
చతిహర్షంబున గొల్చి నీకృపకు ♦ స్థంబందితో! శోకద
ద్వ్యాతిరేకంబును గాంచితో! యెరుగ ని ♦ ట్లర్చించుచున్నాడ సౌ
ఖ్యతతిఁ గాంచగఁ జేసి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 64

మ॥ మతినిన్నెంతని సన్నుతింతుఁ బరమాత్మా ♦ సర్వదా సత్యవా
క్తృతి సద్ధర్మమతిన్ నిన్నుఁగొలుచు ని ♦ క్కంబాత్మనూహించి త
ద్వ్రతదీక్షారతుడై త్వదైక్యసుఖసా ♦ మ్రాడిందిరాభోగియౌ
నతడే బ్రహ్మము నన్నుఁబ్రోవుమటు గా♦యత్రీ మదంబాసదా.65

మ॥ విధిలంఘింప నశక్యమేరికిని యీ ♦ విశ్వంబు శాసించుత
ద్విధియుష్మద్విధి నీదుభక్తునకు నీ ♦ తీర్దుర్విధిన్ గష్టముల్
విధియింపన్ నినుబోంట్లకున్ దగదు పృ ♦ థ్విన్ సద్విధిన్మన్మనో
వ్యథలింకించుచు నన్నుఁబెంచుమిక గా ♦ యత్రీ మదంబాసదా.66

మ॥ ఘనభక్తిన్నిను నమ్మికొల్చు నను వా ♦ క్ప్రజ్ఞాన సంసిద్ధుగా
జననీ దివ్యతరావధాన కవితా ♦ సామ్రాజ్య లక్ష్మీపతిన్
గ, నఖండాఖిలభాగ్యభోగ్యసుయశో ♦ కల్యాణ సంప్రాప్తుగా
ననపాయస్థితిఁగూర్చి ప్రోవుమిక గా ♦ యత్రీ మదంబాసదా. 67

శా॥ మర్మంబెద్దియు నిప్పుడే నెరుగ సం ♦ భావింప మత్పూర్వ దు
ష్కర్మంబెద్దియొకట్టి యిట్టుకుడుపన్ ♦ గాఁజొచ్చె యమ్మన్మహా
నర్మానుగ్రహమూని కర్మరహితున్ ♦ గా సల్పినాచేతి జో
హార్ముమ్మాటికిఁగొంచు బెంచుమను గా ♦ యత్రీమదంబాసదా.68

శా॥ ఎందేనేతరినేనివెందమున ని ♦ న్నే సంస్మరింతున్ మహా
నందాత్మా భవదర్చనాఫలము స ♦ న్మాన్యైహికాముష్మికా
మందానందముతో త్వదైక్యసుఖ సా ♦ మ్రాజ్యంబుతో బ్రహ్మమై
యందంబొప్పఁగ నన్నుఁబ్రోవుమటుగా♦యత్రీ మదంబాసదా.69

మ॥ లలిదాతృత్వయశోదళత్కుసుమ సౌ ♦ రభ్యాఖిలాశాస్ఫుర
ద్బలికర్ణప్రముఖప్రదాతృ జనసం ♦ భద్బాహుసంతాన వ
ల్లులనేన్ నైజమడంచు లోభవిష క ♦ ల్లోలంబు వారించిన
న్నలనీ సత్కరుణాసుధన్ మనుపు గా ♦ యత్రీ మదంబాసదా. 7

శా॥ నీసాయుంబడి లేక నేరయిన నెం ♦ దేనిఁ జయఖ్యాతులే
మీసంబేఁగన నేర రే నెరిగి భా ♦ వింతుఁ నిన్నుఁ సర్వ భా
షాసాహిత్య నిరంకుశాశుకవితా ♦ చక్రంబునెక్కించి పై
యాసల్ తీర్చు మనన్నుఁబ్రోవుమిక గా♦యత్రీమదంబాసదా.71

మ॥ ఇహమందే భవదీయభక్తుడిటు లెం ♦ తేహైన్యమున్ జెంద నిం
క హుళిక్కపరఘుంచుదోచ్చు నదిగా ♦ కఁ ద్వద్యశంబుఁ జగం
బిహిహీయుంచ హాహాయటంచు నగఁగా ♦ దే?భక్తుడఁనఁద్విసా
ఖ్యహృదానందుగఁబ్రోచి కీర్తిఁగొను గా ♦యత్రీ మదంబాసదా.72

శా॥ స్రష్టావిష్ణుశివుల్ భవత్కృపకు ని ♦ ష్టల్పూని నిన్గొల్చి సం
సృష్టిస్థానముఖాధికారమహితా ♦ దృష్టాపు లైరింక నిర్
నిష్టిఁగష్టి ద్వదిష్టి నన్నెటుల మ ♦ న్నించతో? కృపఁ బ్రోణిమా
ద్యష్టైశ్వర్యములిచ్చి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబాసదా. 73

మ॥ ప్రతిభూతంబుగ్రహస్థితిఁ విడకె ♦ వి(భాజిల్లు నేతద్గ్రహ
స్థితి తగ్లీలగ్రహంబులన్న నవిన్నీ ♦ చెనాడుబొమ్మల్ దయా
రతి నీభక్తుడ దుర్గ్రహస్థితుడ లీ ♦ లఁ సద్గ్రహస్థాన సౌ
ఖ్యతతిఁ బొందగ జేసి ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా. 74

మ॥ ఘనుడెవ్వండిల నీచుడెవ్వడు భవ ♦ త్కారుణ్యమవ్వాని వీ
నినిగాఁదోమనుహస్తిఁగుక్క హరిగా ♦ నిచ్చల్ సమర్థించు ద
ద్ఘనకారుణ్యసుధారసార్ద్రడె మహా ♦ ద్యద్రృహ్మమవ్వాడెపో
యనఘుంకుఁ ఘనుడల్లై ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా.75

మ॥ గురుకోపోజ్వలదగ్ని మగ్నతయు నె ♦ గ్గుఁ గోడుమూడించకే
మరికఁనిఁజపియించుచుఁగొలుచుచుఁ♦మాంపాహి దేవీమహద్
వరదా యంటి గృపాంబువృష్టి గురు స ♦ త్వంబిచ్చిమన్నించి సౌ
ఖ్యరతిఁ నఁదనియించి ప్రోవుమిక గా ♦ యత్రీమదంబాసదా.76

మ॥ వసుధన్ మత్కులధర్మసత్త్వగుణ వి ♦ ద్యాన్యాయసత్యవ్రతో
ల్లసదుజ్ఞానవిముక్తి చేర్చి యశమె ♦ ల్లన్ మార్చి శ్రీలార్చి దు
ర్వ్యసనమ్ముల్ సమకూర్చ నోర్చుటెటు చే ♦ రన్ గుర్తిచ్చి నన్భక్తుని
ర్వ్యసనైశ్వర్యముఁదార్చి ప్రోవుమిక గా ♦ యత్రీ మదంబా సదా. 77

మ॥ ఒకచో బెన్భయ మొక్కచో నపజయం ♦ బొక్కొక్కచో దుర్ణయం
బొకచో దుఃఖవిపచ్చయం బపయశం ♦ బ్బాప్పొనటే? కల్మషాం
తకి యెచ్చోగనుగొన్న నీవె సకలాం ♦ తర్వర్తినీ యుష్మదీ
యకృపన్ నన్భయముదులన్ మనుపు గా ♦ యత్రీ మదంబా సదా. 78

మ॥ ఒకయప్పుల్కు నొకస్తుకుల్కు మరియుం ♦ కొక్కప్పుపేరల్క వే
రొకయచ్చేదియొకల్కఁ జిల్కు మొదనో ♦ హా నిల్కుడన్ దీసి యి
ట్లకటా! నన్ జపలాత్ము జేయుదువె? న్యా ♦ యంబే? సదానందదా
యకి కుల్కున్ వెదఁజిల్కఁ బ్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 79

మ॥ ఇలఁదానెంతసమగ్రమైన విను త ♦ ల్లీ నీపదధ్యాయికా
వలెఁదానాడినదాట పాడినదిబల్ ♦ పాటై చెలాయించఁగా
వలెఁ గాకన్న నిన్నున్ వినా పరులసే ♦ వల్ లాభముల్ కావు నా
కల నీధ్యానమె నిల్పి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 80

శా॥ కల్యాణంపుమిషన్ నిజానుగుణ వ ♦ త్కన్యాగృహీతత్వచా
పల్యానందమలంది సందడికెడం ♦ బై ♦ దృశ్యనైమించి సత్
కల్యాణంబిడుదంట భక్తులకు వే ♦ గన్ నాకుఁగల్యాణ సౌ
ఖ్యాల్యానందమొసంగి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 82

శా॥ సన్న్యాసంబె దయందుపెంచి పయి సం ♦ సారంబు సంధించి స
న్మాన్యత్వంబుఘటించి మించి కలబం ♦ ధవ్రాతమూడ్పించుచున్
ధన్యత్వంబిడి భక్తవర్యులగృపన్ ♦ బాలింతు వీవల్లన
వ్యన్యాయంబున నన్నుఁబ్రోవుమిక గా ♦ యత్రీ మదంబా సదా. 8

మ॥ అనయంబున్ నినువేడు నాదుపెను క ♦ య్యాలించి లాలించి వె
నక్ నిహీనూనసుఖానుభూతిఁ గరుణన్ ♦ గల్పించి మన్నించి ర
క్తిని సర్వత్ర జయస్వతంత్ర సుయశో ♦ దృష్టత్వ మొందించి యొ
య్యనసీమైక్య మొసంగి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 84

మ॥ త్వదనూనానుకృపాసుధారస సమా ♦ స్వాదాయురారోగ్య భా
గ్యదశాప్తిన్ ననుభక్తునిన్ బరనికా ♦ య్యంబుల్ తదాధారనై
చ్యదశల్ కూర్పకికన్ మదాశ్రిత మహో ♦ ద్యత్త్వత్కృపాన్నాయురా
ఢ్యదశాజీవను జేసి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 84

శా॥ గాయత్ర్యర్థము గాయకౌఘుపరి ర ♦ క్షాదక్షదీక్షాత్మత
న్యాయార్థంబెదయందునమ్ముకొని నీ ♦ కై మధ్యధాశక్తి ను
ద్వ్యాయామంబున బాడివేడుకొను నా ♦ కైశ్వర్యశక్తి ప్రపూ
ర్ణాయుష్షక్తులొసంగి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 85

శా॥ చిత్తంబియ్యది గంధసింధురము దు ♦ శ్చేష్టాటవీసంచరో
ద్వృత్తిన్ గ్రమించెద దీయదుష్ఫలము నన్ ♦ వేధించెడిన్ సుస్థిరా
యత్త జ్ఞానబలాంకుశంబులిడి చి ♦ త్తానేకపంబున్ వశా
యత్తంబున్ బొనరించి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 86

మ॥ భజనాంచజ్జపదీక్ష నెవ్వడ మునన్ ♦ ద్వత్సత్కృపన్ జెంది రో
గ జరామృత్యుజయంబునొంది భవదై ♦ క్య బ్రహ్మమానందుఁడై ధీ
రజనుల్ నేభవదీయభక్తుఁడ. ఁడద ♦ ర్ధంబొప్ప నన్నేలుమో
యజమృత్యుంజయ విష్ణువందితను గా ♦ యత్రీమదంబా సదా. 87

శా॥ ప్రాధారప్రముఖాబ్జషట్కమయ సో ♦ పానాగ్రశీమామృతాం
భోధిద్వీపసుచందనోపవన క ♦ ధ్ధాంతత్రికోణాభిరా
మాధిక్యాంచిత డోలికాసుఖరతా ♦ త్మా యుష్మదైక్యాను సౌ
ఖ్యాధిక్యత్వ మొసంగి ప్రోవుమను గా ♦ యత్రీ మదంబా సదా. 88

శా॥ బాల్యంబేగెను రేగెయౌవనము నా ♦ పై సంసృతిభ్రాంతివై
కల్యంబూగెను లాగెరాగమొదజో ♦ గన్ బ్రహ్మచర్యవ్రతా
లౌల్యంబీగెను డాఁగెఁజిచ్ఛుఖము క ♦ ల్యాణీ చిదైశ్వర్య సౌ
ఖ్యాల్యానందమొసంగి ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా. 89

శా॥ భక్తిన్ నిన్ జపియించు నాకమరవా ♦ పైఁ జిచ్ఛుఖానందసం
త్యక్తార్తిన్ సమకూర్చబోకుమటు సే ♦ యన్ నిత్యచిచ్ఛౌఖ్యసం
యుక్తానందుటనౌట యింకెటు? త్వదీ ♦ యోద్యత్కృపన్ జూపి చి
ద్వ్యక్తిన్ చిచ్ఛుఖమిచ్చి ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా. 90

శా॥ నీనామంబెదఁ బాడువాడు జడుడున్ ♦ నీచాత్ముఁడైనన్ సరే
యానీచత్వజడత్వముల్ విడి యజే ♦ యత్వాగతానాగతా
నూనాశేషఫలజ్ఞతల్ వడయు ని ♦ న్నున్ బాడుచున్నాన జే
యానందజ్ఞతలిచ్చి ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా. 91

శా॥ వందేమాతరమంచహోత్రిజగదం ♦ బా పాహి గాయత్రి యం
చెందే డెందమునందు నిన్ దలచువా ♦ డే సర్వతత్వజ్ఞుఁడా
నందుండున్ గవియున్ మహాత్ముఁడట నిన్ ♦ బ్రార్థించిభారంబునీ
యందేవైచితినట్లై ప్రోవునను గా ♦ యత్రీమదంబాసదా. 92

శా॥ సంధ్యాసంధ్యలవంద్యవేళలని నే ♦ శంకింపకన్ మోక్షసం
బాంధ్యా నిన్ను జపించి వందనములన్ ♦ బంతున్ దయాసార సా
గాంధ్యాసంధ్యల సంధ్యలంచనక సా ♦ క్షాత్కారవై యస్మద
జ్ఞాంధ్యంబున్ హరియించి ప్రోవునను గా ♦ యత్రీమదంబాసదా. 93

శా॥ నీదాసుండనుసుమ్ము నిత్యమెదని ♦ న్నేనమ్మునాకిట్టు లా
హాదైన్యాయతదుఃఖముల్ కొలిపి ది ♦ వ్యాదాయశూన్యత్వ మే
దోదార్భాగ్యముఁగూర్చఁ బోకుమికఁ జి ♦ త్తోల్లాససాఫల్యభా
గ్యాదాయంబులొసంగి ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా. 94

శా॥ ధీరత్వంబున నీసమస్తమును ని ♦ ర్దేశించి యెద్దానికిన్
గారావన్నటులందరావు గతబం ♦ ధవ్రాతవై పూతవై
గారాబంబునమాతవై సకలమున్ ♦ గాపాడుచున్నావు ని
న్నారాధించెడినన్ను బెంచు కృప గా ♦ యత్రీ మదంబా సదా. 95

శా॥ శ్రీకైవల్యపదప్రదాత్రివని నిన్ ♦ జిత్తంబునన్ బత్తిచేన్
నీకున్ శ్రీకరియంచుఁగొల్చుటది నీ ♦ వే, చూచుచున్నావు నా
కై, కల్యాణసుఖానుభోగజయస ♦ త్కైవల్యదివ్యత్వదీ
యాకారైక్య మొసంగి ప్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 96

మ॥ వరభక్తేష్టద నిన్మదీయమగు యా ♦ వచ్ఛక్తి సద్భక్తి త
త్పరతన్ బాడుచునుంటినీదయిన యా ♦ వచ్ఛక్తి వాత్సల్యత
త్పరతన్ గన్పడి తోడునీడగుచు నన్ ♦ బాలింపు నీశక్తిలో
నరయన్ బూర్ణమపారమక్షరము గా ♦ యత్రీమదంబా సదా. 97

మ॥ కవితాగానకళానిధిన్ సలిపితో ♦ కల్యాణి సద్భక్తిర
క్తి విశేషమ్ముల నీమహత్త్వమును గీ ♦ ర్తింతున్ విరాజన్మహా
కవితాగానకళా! త్వదగ్ధికిన శ ♦ క్యంబేడ? నీవాడమద్
వ్యవసాయంబుఫలింపఁబ్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 98

మ॥ సమహన్మంత్రములెన్నికోట్లయిన యు ♦ ష్మన్నామమంత్రంబె గే
యుముమూలంబు, నభీష్టదంబగు నగా ♦ యత్ర్యాః పరంమంత్రమం
డ్రుమునుల్, వేదములున్, ద్రిమూర్తులునునిన్ ♦ లోఁగొల్త్రునా కేలన
న్యము? నీవేగతియాటఁ బ్రోవుమను గా ♦ యత్రీమదంబా సదా. 99

శా॥ ఈరోజాదిగ నాదువంశమున కెం ♦ తేనైహికాముష్మిక
స్ఫారచ్ఛ్రేయము సక్రమానుగతి సం ♦ ప్రాప్తింపగాఁజేయుచున్
శ్రీరాజత్వదనుగ్రహామృతము వ ♦ ర్షింపించి, మద్వంశక
ల్పారామంబును బెంచి, పెంచుమను గా ♦ యత్రీమదంబా సదా. 100

శ్రీ మన్మహా గాయత్రీ లహరి.

మ॥ అనయంబిట్టు లశాశ్వతప్రకృతి సౌ ♦ ఖ్యానందలోలాత్మగా
నొనరింపఁ దగునే? ననుఁ సరి యదెం ♦ దుఁ నీవిలాసంబె పో
యనుచో నాకనుకూలమా ప్రకృతి నీ ♦ యఁ రాదె? యో వేదగే
యని యాపైబరసౌఖ్యమీయఁగదె గా♦యత్రీమదంబా సదా. 101

శా॥ మాయిళ్లఁ వసియించి మాకుసిరి సం ♦ పద్భద్రముల్ కూర్చుచున్
మాయొళ్లఁ వసియించి మాకిహమునఁ ♦ మాన్యాక్షరారోగ్యభా
గ్యాయుష్మచ్ఛుభజవనంబులిడి దృ ♦ శ్యంబై త్వదైకోత్పర
న్యాయంబొప్పఁగఁ బ్రీతిఁ బ్రోవు నను గా♦యత్రీమదంబా సదా.102

మ॥ భవదీయుండను నేనిటుల్ వ్రణబుణ ♦ ద్వంద్వైకజాతవ్యథా
డవవహ్నిం బడి క్రుగ్గుచున్నను భవ ♦ త్పాదంబులర్చింతు నీ
దువిరాజత్కరుణం, బుణవ్రణవిము ♦ క్తిన్ పేర్చి యస్మత్కృత
వ్యవహారంబులభింపఁ బ్రోవు నను గా ♦ యత్రీమదంబా సదా.103

మ॥ కవితారాజ్యరమాధిపత్యము మహా ♦ కల్యాణముం దేహసౌ
ష్ఠవముం, ధీజవముం మనోవిజయముం ♦ శక్తిం, మహారాజపూ
జ్యవిలాసమ్ము యశమ్మొక్కుమ్మడినె యీ ♦ యంగా మహాశక్తి వీ
వవుటం విస్తపియింపు బ్రోవు నను గా ♦ యత్రీమదంబా సదా.104

మ॥ పుడమిం శ్రీగురుయాజ్ఞవల్క్యముని హృ ♦ త్ఫుల్లాబ్జపీఠింగనం
బడి యేల్కొన్నదయాంబురాశివని నిం ♦ బ్రార్థించెదం యాజ్ఞవ
ల్క్యుడ నీభక్తుడ నౌటందన్మహిమ నా ♦ కన్ గూర్చి కన్పించి నీ
యడుగుల్ నమ్మిన నన్నుఁ బ్రోవుమటు గా♦యత్రీమదంబా సదా105

మ॥ మతి యెందే పనికేని సంశయమయం ♦ బౌ, సంశయాత్మా విన
శ్యతి యండ్రార్యులు నేఁ ద్వదీయుడను నా ♦ కైనీవు కన్పించి నా
మతియందాడుచు సంశయాలుడుపుచున్ ♦ మత్కార్యసిద్ధుల్ దయా
యత నీవైక్యమొసంగి ప్రోవు నను గా♦యత్రీమదంబా సదా.106

శా॥ బాపన్ బాహుబలప్రతాపముల బాపల్ కారె? యుండిరి
బాపల్ బ్రహ్మము లేనుబాపడను నీ ♦ పాపండలక్ష్మీపతే
శాపానుగ్రహశక్తులిచ్చి మది సా ♦ క్షాద్దైక్యవై తోడునై
దై పాలింపుమునన్ వరంబులిడి గా ♦ యత్రీమదంబాసద

శా॥ ఈజన్మంబిక దుర్లభంబగుట నిం ♦ కేజన్మమందేనినిన్
దేజశ్శక్తిద మోక్షలక్ష్మిఁగనుటే ♦ నే? నేనునీవాడనా
కీజన్మంబున నీవుకన్పడుచు నీ ♦ యేకత్వమున్ సౌఖ్యమ
వ్యాజానంద మొసంగి ప్రోవుననుగా ♦ యత్రీమదంబాసదా. 1‥

మ॥ జగమున్ గాంచి చలించు నామనము నీ ♦ సాన్నిధ్యమందుంచుము
జగముల్ ప్రోచెడిశక్తివీవు భవదా ♦ జ్ఞాబద్ధముల్ లోకముల్
నగుమోమున్ గనఁబర్చి నామనమునన్ ♦ వర్తించి నన్ముక్తుఁజే
యగ నీవైక్యమొసంగి ప్రోవుముక గా ♦ యత్రీమదంబాసదా. 109

మ॥ సమహచ్ఛక్తి మదాత్మశక్తి నిను నే ♦ శార్దూలమత్తేభవృ
త్తముల న్వేడుక బాడినాడ లహరీ ♦ స్థాయిన్ మదీయేష్టదై
వమవౌటన్ గనుపించి మద్వరమనో ♦ వాగాదిసుస్థుల్ ద్వదై
క్యమహానంద మొసంగి ప్రోవునను గా ♦ యత్రీ మదంబాసదా.110

మ॥ ఘనుడన్ విప్రుడ యాజ్ఞవల్క్యుడఁ గవిన్ ♦ గౌండిన్యసద్గోత్రభా
సిని గోదావరి రామమూర్తి వరల ♦ క్ష్మీనారసాంబాగ్రసూ
తిని లక్ష్మీపతిఁదాత పేరిటిడఁ ద్వ ♦ త్ప్రేమా ర్హుడన్ నాకు నో
య్యనఁగోర్కెల్ సమకూర్చి ప్రోవుననుగా ♦ యత్రీమదంబాసదా111

శా॥ శ్రీపెంపొందఁగ, నీస్తవంబులుగ నా ♦ చేన్నైన యీపద్యముల్
రేపున్, మాపు, బఠింప, వ్రాయ విన, నే ♦ రేన్ గామ్యముల్ పండి, నీ
ప్రాపున్, గీర్తి, జయంబు, సౌఖ్యముదముల్ ♦ బ్రహ్మత్వమార్జింతురో
యాపోజ్యోతి భవన్మహామహిమ గా ♦ యత్రీమదంబాసదా.102

శ్రీ మన్మహాగాయత్రీ పరమాత్మా రామ బ్రహ్మార్పణమస్తు.

ప్రథమభాగము, సంపూర్ణము.

మ॥ గాయత్రీలహరీ ప్రముదితమునన్ ♦ [illegible]
నా యొనర్చు సంకీర్తనమున్న వంశమునను [illegible] ♦ [illegible]
మా [illegible] ♦ [illegible] నీవు నీ
[illegible] ♦ [illegible] సదా.

శా॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] దా.

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1		2	[illegible]	[illegible]
2	3	12	[illegible]	[illegible]
2	5	21	[illegible]	[illegible]
3	3	11	[illegible]	[illegible]
11	6	15	[illegible]	[illegible]
7	2	9	[illegible]	[illegible]
7	6	27	[illegible]	ము[illegible]
9	3	10	త్యంబున్	నిత్యంబున్
9	5	20	[illegible]	[illegible]
14	3	11	నిల్కడ	నిల్కడ